# "తప్పెవరిది?"

యస్. యల్. యన్. స్వామి

బయట ఎండ నిప్పులుచెరుగుతోంది! అందులో రోహిణీ కార్తె రోడ్డుమీద జనసంచారంలేదు! ఎండ వేడి వెలుగు వరండా నిండా ఆక్రమించుకున్నాయి.

వరండాలో వాలుకుర్చీలో కూర్చున్న రాజశేఖరంకి వేడిగా అనిపించడంలేదు. అంతకంటే వేడి శగలు అతని హృదయం నిండా అలుముకున్నాయి! అయినా అతని ముఖం ఏ భావాన్ని ప్రస్ఫుటీకరించడంలేదు! చేతిలోవున్న ఉత్తరాన్ని పదేపదే చదువుతూ దీర్ఘంగా ఆలోచిస్తున్నారు.

వరండాని ఆనుకుని వున్నగది గుమ్మం దగ్గర తలుపుకి చారగిల బడి కూర్చున్న సావిత్రిముఖంలో విషాదచ్ఛాయలు మబ్బుల్లా అలుముకొని వర్షించడానికి సిద్ధంగా వున్నాయి మనసు పరి పరి విధాల ఆలోచిస్తోంది

"ఉత్తరం చదివి ఊరుకున్నారు. మాట మంతీలేదు! ఏం మనిషి, ఏమిటో ఆగంబీరత! అయినా మాట్లాడేందుకు ఏముంది. ఆయనలో ఎన్ని అగ్నిపర్వతాలు బద్దలౌతున్నాయో. అందులోంచి ప్రవహించే లావాని మాటల్లో పెట్టడం సాధ్యమా యింలాటిసమయంలో మౌనమే మంచిది! కోపంవచ్చినా కన్నకొడుకుని ఆయన మాత్రం ఏం అనగలరు. శిక్షించి. దండించే వయసు కాదుగా రవిది! రవిలో యీమార్పురావడానికి

కారణమేమిటి? తన పెంపకలోపమా? ఛీఛీ ఏం కొడుకునుకంది!

తొలిచూలు కొడుకు పుట్టేసరికి "ఎంత అదృష్టవంతురాలమ్మా? మీ కోడలు" అంటు ఇరుగు పొరుగులు పొంగిపోయారు అత్తగారితోచెప్తూ! కాని అది ఎంతవరకూ తనపాలిట నిజమైంది. మనసు బాధతొ నిండిఎంది. బుర్రిమొద్దుబారిపోయింది పెదవులు ఒనుకుతున్నాయి.

ఇరవై అయిదేల్లు పెంచిన కొడుకు యిలా భార్యాలోలుడై తల్లి తండ్రిని కాదనడం ఎంత సమంజసం? ఉద్యోగం నెపంతో వేరు కాపురం పెట్టాడు. ఈడొచ్చిన పిల్ల పెళ్ళి బాధ్యత తామిద్దరిమీద వుండడంతో రవికి దగ్గర కాలేక దూరంగా వుండలేక వేదనను అనుభవిస్తున్నారు. నెల నెలా వందరూపాయలు పంపే రవి యీనాడు అదీపంపలేనని తనకూ బాధ్యతలు పెరుగుతున్నాయని వ్రాసేడు యిలాంటి సమాధానం రవి నుంచి వస్తుందని ఊహించలేదు. అమ్మ చెప్పుచేతల్లో చిన్నప్పటినుంచి పెరిగి యీనాడు పెళ్ళాం రాగానే ఇలా కుటుంబాన్ని నట్టేట వదలడం ఎంతవరకూ న్యాయం? అలస్యంగా తమ కడుపున పుట్టిన ఆఖరిది దానికి పెళ్ళిచేయవలసిన బాధ్యతలో వాడికి వంతులేదా? తండ్రి సంపాదించలేని దశలో వున్నారు. రిటైరయ్యారనే జ్ఞానంవుందా? వాణ్ని బి. ఏ. చదివించి ఉద్యోగంకోసం ఎందరికాళ్లో పట్టుకొని ఆయనెంతో శ్రమపడ్డారు? ఇవన్నీ వాడికి అక్కరలేదు.

కోడలు! పోనీ అదైనా చెప్పొద్దూ! పెళ్ళి కావలసిన ఆడబడుచు దానికి పెళ్ళి చెయ్యవలసిన బాధ్యత మనకి వుంది. యీ చివరి దశలో పెద్దవాళ్ళు మీ నాన్న అమ్మ వాళ్లని వదిలివేయడం సబవు కాదు? వాళ్లకి మనం తప్ప ఎవరున్నారు? కాని దానికి అభిమానం లేదు. హృదయం లేదు? అదీ ఒక స్త్రీయేనా, హృదయం బరువెక్కింది, మగవాడికి లేక పోయినా సాటి ఆడదానిగా కోడలి సానుభూతి తనకు లేదు. తన అవస్థ ఎవరితో చెప్పుకోగలదు!

అయినా యిన్నేళ్లు పెంచి పెద్ద చేసిన కొడుకే అభిమానాన్ని చంపుకొన్నప్పుడు కోడలేం చెయ్యగలదు! నిలబడ్డానికి కాళ్ళు వచ్చేయని యీనాడు వాడికి అమ్మా నాన్న అవసరంలేదు! కాని ఆకాళ్లు పోలియొ వచ్చి ఎక్కడ పోతాయో అని ఎంతోడబ్బు కర్చుచేసి ఆకాళ్లని తమ కళ్లుగా చూసుకున్న తల్లి తండ్రి వాడికి పరాయివాళ్లైయేరు.

ఇప్పుడు తను! తనభార్య! తన పిల్లలు! తన కుటుంబం! తన భాద్యతలు! "ఎంత స్వార్థం!" చివరిమాట అనుకున్న మనసు ఎందుకో తడబడింది. ఒల్లు ఝుల్లుమంది! సిగ్గుతో కుచించుకుపోయింది?

"ఇలా విమర్శించడానికి నీకెంత వరకూ అర్హతుంది? అంతరాత్మ ప్రశ్నించింది. "స్వార్థం గురించి నీకు చెప్పాలా తల్లీ? ఇప్పుడు మేలోకొందా తల్లి హృదయం! ఇప్పుడు తెలిసిందా నీకడుపు తీపి? ఇప్పుడు తెలిసిందా చివరిదశలో తల్లి తండ్రులు పడే ఆవేదన? కాని ఒకనాడు ఈరాజశేఖరం భార్యగా నువ్వు చేసిందేమిటి! నీస్వార్థాన్ని ఏరూపంలో నిర్వచిస్తావు బాధ్యత అనా? అన్యాయం అలా హృదయంలేని పాషాణవనా? అంతరాత్మ వేసిన ప్రశ్నలకు హృదయములో బాధస్థంబించిపోయింది వర్షించబోయే మేఘాలు స్థబ్దుగా ఆగిపోయేయి రాబోయే కన్నీల్లు కనుపాపల్లో యింకి పోయేయి? ఆమసక కన్నీటి తెరవెనుక గతం యింకా కదులుతోంది?........

"ఏమండి? నామాట వింటారా? చెప్పవాయ్! వింటున్నాగా"

"అదే? మనిషికి వ్యక్తిగత స్వేఛ్ఛ కావాలి! ఆడది గృహిణిగా తన భర్తని తన పిల్లల్ని యింటిని చక్కదిద్దుకోగల అవకాశం కలగాలి! తన భర్త సంపాదనతో ఊర్జితంగా కుటుంబాన్ని గడుపుకోగల అనుభవం స్త్రీకి కావాలి! తనభావాల్ని కోరికలను తన కుటుంబంలో అన్వయించుకొనే స్వేచ్ఛ అవకాశంలభించాలి!....

అలగేనోయ్! తీసుకో ఇప్పుడు ఇంట్లో ఎవర్జన్సీ లేదుగా!

అదికాదండి ఇంట్లోపెద్దవాళ్లు మీ అమ్మ నాన్న ఉంటుంటే మన అభిప్రాయాలకు ఆటంకం కలుగదా! దెద్దవాళ్ళుగా వాళ్ళ అభిప్రాయాలు గౌరవించాలి! లేకపోతే వాళ్ళు చిన్న బుచ్చుకుంటారు. అందుకు మన భావాల్ని అభిప్రాయాల్ని చంపుకో వాలి! జీవితంలో ఏన్నో కలలు కన్నాను. మీరు అవి నిజంచేస్తారను కున్నాను!కానీ యీనాడుమీరుచేసింది అటు ఆడపడుచు యిటు అత్తమామల పంజరంలో వాళ్ళపరిధిలో తిరగమని పడేసారు! సత్యభామలా అభినయిం చిందితాను. వాళ్ళమధ్య నిలబడలేని మనసు కాస్తా కన్నీరు చిలికించింది. ఆయన మనసు మెత్తటిదనితెలుసు! ప్రేమించిన ఆయన హృదయం కాదనదనీ తెలుసు కట్నం లేకుండా ప్రేమించానని" పెళ్ళి చేసుకున్న ఆయన ఆమాత్రం త్యాగం చెయ్య గలరనీ తెలుసు! తనఅశ ఫలించింది! మరోవూరు బదిలీ విషయంలో తనే స్వయంగా ఆఫీసరు భార్యదగ్గరకు వెళ్ళి స్నేహంకలిపి రికమండ్ చేయించింది! బదిలీ అయిందనే తెల్సుగాని చేయించుకున్నారని ఎవ రికీ తెలీదు. తను స్వేశ్చగా ఎగిరి పోయింది!

అధికారంతో కూడిన స్వేశ్చకు హద్దు లుండవు!

గృహిణి అధికారంతో తను అలాగే ప్రవర్తించింది!

ఇంటికి వందరూపాయలు పంపాలి. అనే ఆయనమాటలు త్రోసిపుచ్చింది.

"యాభై చాల్లెండి", అలా కొన్నాళ్లు గడిచింది.

"నువ్వన్నట్టే యాభై పంపు తున్నానుగా నాల్గు నెల్లై!" మళ్ళీ ఏమిటి కోరిక కోరికకాదు, కొనుక్కు తిండానికికాదు. రాబోయే ఖర్చులు ఎక్కువవుతున్న భాద్యతలు! రవి చదువుకి బోల్డంత ఖర్చు కాన్వెంటు

జీతాలు బట్టలు యివన్నీ నే చెప్పాలా, ఆయాభై వుంటే పనికిరాదా? మనం నెలకి అదనంగా వంద అప్పుచేస్తున్నాం. వున్న వాళ్లు మీ వాళ్లకి అప్పు యిస్తారు! ఎలాగైనా సంపాదిస్తారు. యీ మహాపట్నంలో ఒకరిగురించి ఒకరికి అక్కరలేదు మనం ఎవర్ని అడగ్గలం అడిగినాఎవరిస్తారు. పైగా నామోషిగా వుండదూ! ఆలోచించండి.

ఆయాభై కూడా పంపటానికి అనకట్టవేసింది. అర్ధంలేనిమూర్ఖత్వంతో ఆనాటి తన ప్రవర్తనతీరు వాళ్ళ మనసేవిటో వాళ్ళ బాదఏవిటో తను గ్రహించిందా?

తన పోలికలు పుణికిపుచ్చుకున్నాడారవి? అదే అయితే తను ముందు క్షమార్హురాలుకాదు! అయినా యిప్పుడు క్షమించడానికి ఎవరున్నారు? ఆదేవతా మూర్తులు ఏ స్వర్గంలోవున్నారో? ఛీ ఛీ తను చేసిన పాపానికి నిష్కృతిలేదు! దానికి పరిష్కారం రవి నిర్ణయం! రవి ఉత్తరంకన్నా ముప్పై ఏళ్ళ క్రితం గతం సావిత్రి హృదయాన్ని మరింత గాయపర్చిందే. మండు టెండలో వానలా ఆమె కళ్ళు వర్షిస్తున్నాయి.

"మీ రొక్కరే నన్ను క్షమించగలరు! వాలుకుర్చీపైపు దీనంగా చూస్తున్నాయి. ఆకళ్ళు!

కాని ఒకటి పదిసార్లు చదివిన ఉత్తరాన్ని మళ్ళ చదవడంలో నిమగ్నమైన రాజశేఖరం సావిత్రి దృష్టిలోలేరు—

నాన్నగార్కి

రవి నమస్కారములు

ప్రతి నెల మీకు యీ పాటికి వందరూపాయలు పంపేసేవాడిని. కాని రాబోయే నెలలో లతని, రమేష్‌ని కాన్వెంటులో చేర్పించాలి. చదివేది చిన్న క్లాసయినా బట్టలకి జీతాలకు ఫీజులకురెండువందలుపైగా అవుతుంది. ఈ మహాపట్నంలో

ఎంతఖర్చో మీకు తెలుసు. రోజు రోజుకీ ఖర్చులతోపాటు నా బాధ్య తలు పెరుగుతున్నాయి. మీ కోడలు మళ్ళీ నెలతప్పింది! దానివిషయంలో కొంత ఖర్చుంది! నాజీతం ఖర్చులకు తగ్గట్టు పెరగదుకదా? నా కుటుంబం పెరుగుతోంది తండ్రిగా నా బాధ్యత ఎక్కువ అవుతొంది! బెత్తెడుజీతంతో యిదెలా సాధ్యం! యీ పరిస్థితులో యీనెల నుంచి మీకు పంపలేక పోతున్నాను. మీరు క్షమిస్తారని అర్ధంచేసుకుంటారని ఆసిస్తున్నాను. చెల్లి పెళ్ళివిషయంలోకూడా అప్పుల్లో ఉన్ననేను ఎంతవరకూ సహాయం చేయుగలనో చెప్పండి! పెళ్ళివిష యమై అక్కడి యిల్లు అమ్మకానికి పెట్టి జరిపిస్తే బాగుంటుందేమో! అక్కడికి మీ బాధ్యతా తీరుతుంది! యీవిషయాలు మీరు ఆలోచిస్తారని తలుస్తాను! అమ్మకి నా నమస్కార ములు అడినట్లు చెప్పండి!

ఇట్లు,

మీ ప్రియమైన బాబు

రవికుమార్.

కోపం రావాలని పదిసార్లు చదివాడావుత్తరం కాని రావడంలేదు అది పాత ఉత్తరంలావుంది! కారణం తనూ ఒకనాడు అలాగే వ్రాసాడు తండ్రికి! అందుకేనేమో కోపగించుకో లేక పోతున్నాడు! కాని సావిత్రి ఎలా వూరుకుంది? ఉత్తరం చదివి అరగంటయింది. నాతో ఏమీ అన లేదు. ఏమిటీమౌనం! నేనే యీ విషయంలో ముందుగా బైటపడా లనా? లేక సావిత్రికి యిది పాత ఉత్తరంలా కనిపించిందా? పాతికేళ్ల క్రితం యిలాగే నాచేతరాయించింది! ఏమనగలదు? అసలు యిలాంటి సుభ సమయం కోసమే ఎదురు చూస్తున్నాడు ఎందుకు మాట్లాడాలి? ఒక తల్లిగా యీ పరిస్థితులో పడే అవస్థా అభిమానం బాధ సావిత్రికి తెలియాలి! తను చేసిన తప్పుకి కుళ్లికుళ్లి ఏడవాలి! ఎంత ఏడ్చినా దానికి నిష్కృతిలేదు! ప్రేమను ఆసరాగా తీసుకొని లొంగించుకోవా లనే అశయంతో భర్తను బందీనిచేసి తల్లి దండ్రుల్ని బాధించడం యీ అడజాతికిపరిపాటే! సాటి ఆడదానిపై

సానుభూతి అభిమానం చూపలేని వీళ్ళ హృదయాలు సకాలంలో పరిణతి చెందుతాయి! అత్తగారు ఒక స్త్రీయేనని కని పెంచిన ఆ హృదయం కొడుకుని వీడలేక విల విలలాడుతుందని ఎప్పుడు గ్రహిస్తారు? సావిత్రి యీనాటికైనా ఆనాడు తను చేసిన తప్పేవిటో తెల్సుకొని ఏడవాలి! ఏడ్చి ఏడ్చి వానవెలిసిన ఆకాశంలా పరిణతి చెందిన సావిత్రి మనసు పాతకుళ్ళుని ప్రక్షాళన చేసుకొని నిజమైన తల్లి హృదయంలా నిర్మలం కావాలి!

"స్వేఛ్ఛ అంది, భావాలు అంది గృహిణి అనే అధికార స్వార్థంలో ఇంటికిదీపం అసలు గృహిణికి నిర్వచనమైన కోడలు పాత్రలోగల మాధుర్యాన్ని బాధ్యతని మరిచిపోయింది! భార్యగా భర్తమీద అధికారాన్ని చలాయించాలనుకొని దానికి పెద్దరికపు రక్షణ వుండకూడదని స్వార్థంతో ప్రవర్తించింది! దానికి ఫలితం యీనాడు గ్రహిస్తుంది! కొడుకుమీద తిట్టుకొని ఏడుస్తుందా? ఎందుకు ఏడవాలి? వాడు ఆదౌర్భాగ్యుడు ఆతల్లి కొడుకేగా! దాని కడుపులోంచి వచ్చినవాడే! దాని బుద్ధులుకాక నాబుద్ధులు ఎలావస్తాయి? వాడికి వస్తే యీ విధంగా కానీకూడాపంపలేనని వ్రాసేవాడా? పెళ్ళాం మాటలకు కట్టుబడి వుండేవాడా? చెల్లి పెళ్ళికి యిల్లు అమ్మమనే ధైర్యం వాడికెక్కడిది? ఆ సలహా యివ్వగల అర్హత పోగొట్టుకున్నాడు! ఇల్లుకూడా అమ్మివేసి తల్లినీ తండ్రినీ వీధిలో వుండమని వాడి వుద్దేశం! "పుత్రోత్సాహము తండ్రికి పుత్రుడు జన్మించినపుడె పుట్టదు! ఇలా ప్రతి తండ్రి కోరుకుంటాడా!

తన తల్లి తండ్రులపట్ల తను యిలా ప్రవర్తించాడా? అంతవరకూ గంబీరంగావున్న శేఖరం ముఖంలో విషాదం విజృంభించింది.

కళ్ళు నీళ్ళకుండలయ్యేయి. కాని తొణకలేదు! అవి నిండుకుండలు! గతాన్ని నెమరువేసుకుంటున్నందుకు మనసు బాధలో నిండలేదు!

అమ్మా! నాన్నా తలపుకివచ్చి హృదయం బాధతో కంపించింది!

ఈనాటి యీదుఃఖాన్ని అమ్మ ఒళ్లో తలపెట్టుకొని తీర్చుకోవాలని తన బాధలు నాన్నతో చెప్పుకోవాలని వెల్లుబికిన బాధ గొంతునిండడంతో కళ్ళుమూతలుపడ్డాయి. రెండు కన్నీటిబొట్లు ఉత్తరంపై చిన్న చప్పుడు చేసాయి ఎంతో ఆక్రందన ఆ చిన్న శబ్దములో నిక్షిప్తమైవుంది! గొంత బాదని శివుడు గరళం గుటకలు వేసినట్లు మింగింది! శృధి పదంలో గతం కదిలింది.

"ప్రేమించిన సావిత్రికి నొప్పి కలిగించకూడదు! అందుకే టాన్స్ఫర్ ఆంగీకరించాడు. సావిత్రి తన కుటుంబాన్ని, తన బాధ్యతలను తన మనస్థత్వాన్ని అర్ధచేసుకుంటుందనుకున్నాడుగాని- అందుకు బిన్నంగా ప్రవర్తించింది! ఈ పరిణామాన్ని ఊహించలేదు తను. కాని తనని నమ్ముకొని వచ్చిన సావిత్రి మనసు నొప్పించడం యిష్టంలేదు. అటు నాన్న అమ్మకు దూరం కాలేదు! అందుకే వారంలో రెండురోజులు కేంపు వెళ్ళాలంటూ శని ఆది వారాలు వాళ్ళ సేవ వాళ్ళ క్షేమము చూసాడు ఆఫీసులో పని ఎక్కువ వుందంటూ అరునుంచి ఎనిమిదివరకూ ప్రవేటు షాపుల్లో ఎకౌంట్లు వ్రాస్తూ ఆ వచ్చే నూటయాభై రూపాయలు వాళ్లకి పంపించేవాడు! ముందు జాగ్రత్తతో తన ఖర్చులుకుదించి బ్యాంకులో డబ్బు వేసి చెల్లాయి పెళ్ళికి వినియోగించాడు! రవి లాగే ఉత్తరల వ్రాసాడు సావిత్రి సంతృప్తికోసం! కాని పోష్టుచెయ్యలేదు! వీడని మమతానుబంధాలు రక్త సంబంధాలు! అమ్మా నాన్నా తనను కంటిరెప్పల్లో చూసుకున్నారు! ఆ ఋణం ఏ విధంగానూ తీర్చలేక పోయినా త్వశయా శక్తులా చివరివరకూ వాళ్లని సంతృప్తిపరచాడు?—

అదే తను చెయ్యలేకపోతే! యీనాడు యిలా నిశ్చింతగా వుండలేడు. తన ఆత్మ తనని చిత్రహింస చేసేది! పితృదేవతలకు చేసిన

ద్రోహానికి వారి ఆత్మలు ఘోషిస్తూ వుంటే అలాంటివారికి చివరి దశలో ఆత్మశాంతి ఎక్కడనుంచి వస్తుంది? తృప్తిగా కనుమూసిన అమ్మా నాన్నా వాళ్ళ గుర్తుగా మిగిలిన యీ కుటీరం! కాని యీవిషయాలేవీ సావిత్రికి తెలియదు చెప్పలేదు! అర్ధాంగిగా చెప్పాలి! కాని సావిత్రి అర్ధాంగి కాదు! అర్ధాంగికిగల విపరీతార్ధానికి సావిత్రి తగదు! తన కుటుంబ బాధ్యతలను పంచుకోలేదు! తన మనసుని పంచుకోలేదు! తనవాళ్ళ కష్టాలను పంచుగోలేదు! మరి ఏ విషయంలో అర్ధాంగి? అందుకే తను మనసువిప్పి ఆ విషయాలు చెప్పలేదు? భార్యగా సావిత్రికి పడని విషయాలు అవి! భార్యగా నే సేవలుచేసింది తన శ్రమను తనకు తన పిల్లలకు తన భర్తకే పరిమితంగా స్వార్ధంతో వ్యవహరించిది! ఆ చెట్టునించి వచ్చిన కాయే రవి! వాడి గుణాలు ఎక్కడికి పోతాలు.

"ఈనాడు ఒక తల్లిగా నా తల్లి పడ్డ ఆవేదనతెలియాలి భార్యగా నాతో యిన్నేళ్ళు కాపురంచేసింది! గనుక తండ్రిగా నేను పడే ఆవేదన కూడా ఆలోచించగలస్థితిలోవుంటుంది యీనాడు ఒక కొడుకుతల్లిగా ఆనాడు తన ప్రవర్తనకు సిగ్గుపడాలి! ఆ బాధను అనుభవించాలి! అప్పుడుగాని నాకు తృప్తివుండదు"!

అందుకే రవి ఏదన్నా ఊం! కొట్టాను నాకేం ఫరవాలేదు! మన హృదయం కఠినమైనది! కాని స్త్రీ హృదయం మాతృమందిరం అంటారే ఆ మందిరంలో మనసుపడే ఆవేదన యీ నాడు రవి తల్లిగా సావిత్రిగా తెలుసుకోవాలి! అదే నాకు చాలు! రవి కాదంటే నే కృంగిపోను కారణం ఇంకా నా నడుము వంగిపోలేదు! కనుక అలాగనిసావిత్రిని ఓదార్చను! ఎందుకోదార్చాలి?

ఆచూపులు సావిత్రిని చూస్తున్నాయి.

"చూసావా సావిత్రీ! మనం ఆకులమీద నడిస్తే మన పిల్లలు చిగుళ్ళమీద నడుస్తారు! కాలం నీకు నీ కొడుక్కి మధ్య ఇరవై అయిదేళ్ళు

మారిపోయింది! ఎన్నో మార్పులు జరిగాయి! అందులో నీ కొడుకు చేసిన మార్పుయిది! యిది సమాజం మార్పుకాదు? మనిషిమార్పు మనిషే సమాజం! మనిషిమార్పే సమాజం మార్పు! కాని యిది సమాజానికి అంటకడతారు! యీ చక్రం తిరుగుతూనే వుంటింది! నీలాంటివాళ్ళు చివర్లోగాని నిజాన్ని గుర్తించలేరు! నీలో పచాశ్చాత్తాపానికిమించి పరిష్కారం యీ సమస్యకు లేదు!" సావిత్రిని ఊరడిస్తున్నట్లుగా లోలోపల మదనపడుతోంది శేఖరం మనసు."

వర్తమానంలో గతం స్పందన ఇద్దరి మధ్యా నిశ్శబ్ధత.

"ఒక మనసు పరిపక్షాన్ని కోరుతూ మదన పడుతోంది!"

"వేరొక మనసు పచ్చాత్తాపంతో గురితపిస్తోంది!"

—o—

# మనసు పడ్డ వేళ!

- కె. గోదావరిశర్మ.

ఏదో ఆలోచిస్తూ నడుస్తున్నాను. ఆలోచనలకి కాళ్ళకీ కూడా హఠాత్తుగా బ్రేక్ పడింది. రోడ్డుమీద త్రినాధరావుని చూడగానే అతడు నన్ను చూడలేదు. పలకరించాలా వద్దా? గుండె దడ దడ లాడింది. చాలా రోజులైంది మాట్లాడి, ఒకే ఊళ్లో ఉంటున్నా.

సాహసం నా స్వభావానికి సహజం కనక, వెనక్కితిరిగి రోడ్ క్రాస్‌చేసి వెళ్లి పలకరించాను. ఆశ్చర్యంగా, ఆనందంగా పలకరించాడు. "ఊళ్లోనేఉన్నారా, ఇన్నాళ్లూ" అన్నాడు.

తర్వాత మామూలు విషయాలు ఏవో దొర్లాయి. "ఇలా రోడ్డు మీద నిలబడి ఎందుకు